
గురువులను సన్మానిస్తున్న రమణాచారి

## కళలకు నిలయం గానసభ

చిక్కడపల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): త్యాగరాయగానసభలోని నాలుగు వేదికల్లో కళా ప్రదర్శనలు, పలురంగాలలో ప్రముఖుల చిత్రపటాలు ఆడిటోరియంలో ఏర్పాటుతో గానసభ కళలకు నిలయంగా, కళామయంగా మారిందని ఐఏఎస్ విశ్రాంత అధికారి డా. కేవీ రమణాచారి అన్నారు. ఎందరో మహానుభావుల పేరిట గత కాలపు ప్రఖ్యాతులను స్మరిస్తూ చేస్తున్న కార్యక్రమాలు అద్వితీయమన్నారు. గానసభ వ్యవస్థాపక దినోత్సవం రెండవరోజు కార్యక్రమం మంగళవారం జరిగింది. గానసభ నాట్యగురువు తులసి శిష్యబృందంచే కూచిపూడి నాట్యప్రదర్శన, సంగీత గురువు సుష్మ బృందం గానగోష్టి ఆకట్టుకుంది. అధ్యక్షత వహించిన గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి మాట్లాడుతూ.. గుండవరపు హనుమంతరావు సహకారంతో గానసభ నిర్మాణం జరిగిందన్నారు. తొలిప్రదర్శన గానసభలో ఇచ్చి దేశవిదేశాల్లో ప్రదర్శనలకు వివిధరంగాల వారు వెళ్ళేవారన్నారు. శ్రీనివాస్, ఉష పాల్గొన్నారు.

## మున్నూరుకాపు హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

బర్కత్‌పుర, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి నగరానికి వచ్చి వివిధ కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ ఎం.ఆర్. వెంకట్రావ్ తెలిపారు. మున్నూరుకాపు హాస్టల్ ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఎంటెక్, ఎంఎస్సీ, ఎంకామ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంబీబీఎస్, ఎంఫార్మసీ, బీ ఫార్మసీ, బీటెక్, హోటల్ మేనేజ్‌మెంట్, సీఏ, పాలిటెక్నిక్ తదితర కోర్సులు చదివే విద్యార్థులకు వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు.

## రేపు వాసా ప్రభావతి పురస్కారాల ప్రదానం

చిక్కడపల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): వాసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6న సాయంత్రం త్యాగరాయగానసభలో వాసా ప్రభావతి పురస్కారాల ప్రదానం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు ప్రకాశ్, మీనాక్షి తెలిపారు. చారిత్రక నవలాచక్రవర్తి ముదిగొండ శివప్రసాద్‌కు వాసా ప్రభావతి జీవిత సాఫల్య ప్రతిభాపురస్కారం, సాహితీవేత్త కోలవెన్ను మలయవాసినికి గురుదేవోభవ గురుపురస్కారం బహూకరిస్తామన్నారు.

# బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి భారీ ఆధిక్యం

- ముషీరాబాద్‌లో 27,681 మెజార్టీ
- అంబర్‌పేట్‌లో 41,655 మెజార్టీ

రాంనగర్/కవాడిగూడ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ లోక్‌సభ నుంచి పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి ముషీరాబాద్‌లో 27,681 ఓట్ల మెజార్టీ లభించింది. ఏవీ కళాశాల సెంటర్‌లో జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో నియోజకవర్గం ఏఆర్ఓ లక్ష్మీనారాయణ ప్రకటించిన వివరాలు ఇలా ఉన్నాయి. కౌంటింగ్ కోసం 14 టేబుళ్లపై 20 రౌండ్లతో ఓట్లను లెక్కించారు. బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి 20 రౌండ్లలో 77,116 ఓట్లు లభించాయి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌కు 49, 435 ఓట్లు పోలయ్యాయి, బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌కు 21, 444 ఓట్లు లభించాయి. పోలైన ఓట్లు బట్టి ముషీరాబాద్ నియోజకర్గంలో బీజేపీ అభ్యర్థి మొదటి స్థానంలో నిలిచారు.

ఎన్నికల కౌంటింగ్‌లో మొదటి రౌండ్‌లో బీజేపీ మొదటి రౌండ్‌లో 4733, కాంగ్రెస్ 1318, బీఆర్ఎస్ 1097, రెండో రౌండ్‌లో బీజేపీ 4200, కాంగ్రెస్ 1689, బీఆర్ఎస్ 972, మూడో రౌండ్‌లో బీజేపీ 4325, కాంగ్రెస్ 1615, బీఆర్ఎస్ 1152. నాలుగో రౌండ్‌లో బీజేపీ 4887, కాంగ్రెస్ 1344, బీఆర్ఎస్ 1115, ఐదో రౌండ్‌లో బీజేపీ 4607, కాంగ్రెస్ 1813, బీఆర్ఎస్ 1443. ఆరోరౌండ్ బీజేపీ 4806, కాంగ్రెస్ 1271, బీఆర్ఎస్ 1379, ఏడో రౌండ్‌లో బీజేపీ 4907, కాంగ్రెస్ 2769, బీఆర్ఎస్ 1539, ఏనిమిదవ రౌండ్‌లో బీజేపీ 1012, కాంగ్రెస్ 6378, బీఆర్ఎస్ 465, తొమ్మిదవ రౌండ్‌లో బీజేపీ 605, కాంగ్రెస్ 7190, బీఆర్ఎస్ 375, పదో రౌండ్‌లో బీజేపీ 3256, కాంగ్రెస్ 3290, బీఆర్ఎస్ 878, పదకొండవ రౌండ్‌లో బీజేపీ 4754, కాంగ్రెస్ 1848, బీఆర్ఎస్ 1481, పన్నెండవ రౌండ్‌లో బీజేపీ 3999, కాంగ్రెస్ 2892, బీఆర్ఎస్ 1014, పదమూడో రౌండ్‌లో బీజేపీ 3162, కాంగ్రెస్ 3323, బీఆర్ఎస్ 944. పద్నాల్గవ రౌండ్‌లో బీజేపీ 4450, కాంగ్రెస్ 1665, బీఆర్ఎస్ 1397, పదిహేనవ రౌండ్‌లో బీజేపీ 3892, కాంగ్రెస్ 1755. బీఆర్ఎస్ 1286, 16 రౌండ్‌లో బీజేపీ 5637, కాంగ్రెస్, 1060, బీఆర్ఎస్ 826, 17 రౌండ్‌లో బీజేపీ 4137, కాంగ్రెస్ 2139, బీఆర్ఎస్ 1356, పద్దెనిమిదవ రౌండ్‌లో బీజేపీ 4084, కాంగ్రెస్ 1690, బీఆర్ఎస్ 1098, పంతొమ్మిదవరౌండ్‌లో బీజేపీ 3908, కాంగ్రెస్ 2073, బీఆర్ఎస్ 898, 20వ రౌండ్‌లో బీజేపీ 2752, కాంగ్రెస్, 747, బీఆర్ఎస్ 627 ఓట్లు పోలయ్యాయి.

### అంబర్‌పేటలో రౌండ్ల వారీగా

బర్కత్‌పుర, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని అంబర్‌పేట నియోజకవర్గం ఓట్ల లెక్కిం పు బర్కత్‌పురలోని రెడ్డి కళాశాలలో మంగళవారం జరిగింది. 14 టేబుల్స్, 17 రౌండ్లలో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా రెడ్డి కళాశాల పరిసర ప్రాంతాలలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. మధ్యాహ్నం 1 గంటలకు కౌంటింగ్ పూర్తయిం ది. 2 గంటలకు పూర్తి ఫలితాలు ప్రకటించారు. బీజేపీ అభ్యర్థి జి. కిషన్‌రెడ్డికి 83048 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు 41 వేల 393, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుకు 17183 ఓట్లు వచ్చాయి. నోటాకు 756 ఓట్లు పడ్డాయి. సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థులుగా 45 మంది పోటీ చేశారు.


ఏవీ కళాశాలలో జరిగిన కౌంటింగ్‌లో వివిధ పార్టీల ఏజెంట్లు అధికారులు

### బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి

1వ రౌండ్‌లో 5628 ఓట్లు, 2వ రౌండ్‌లో 4800, 3వ రౌండ్‌లో 5167 4వ రౌండ్‌లో 4708, 5వ రౌండ్‌లో 5216, 6వ రౌండ్‌లో, 5183 7వ రౌండ్‌లో 5301, 8వ రౌండ్‌లో 2978, 9వ రౌండ్‌లో 3714, 10వ రౌండ్‌లో 3283, 11వ రౌండ్‌లో4095, 12వ రౌండ్‌లో 4028, 13వ రౌండ్‌లో 4290, 14వ రౌండ్‌లో 4725, 15వ రౌండ్‌లో 8090, 16వ రౌండ్‌లో 6988, 17వ రౌండ్ల్లో 4855 సాధించారు. 8.9.10 రౌండ్లలో బీజేపీ మెజారిటీ సాధించకపోవడం గమనార్హం.

### కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు

1వ రౌండ్ 1748 ఓట్లు, 2వ రౌండ్ 2574 3వ రౌండ్2038, 4వ రౌండ్‌లో 1982, 5వ రౌండ్‌లో 1188, 6వ రౌండ్‌లో 1236, 7వ రౌండ్‌లో 2112, 8వ రౌండ్‌లో 4138, 9వ రౌండ్‌లో 4153, 10వ రౌండ్‌లో 3927, 11వ రౌండ్‌లో 2675, 12వ రౌండ్‌లో 3342, 13వ రౌండ్‌లో 2554, 14వ రౌండ్‌లో 4002, 15వ రౌండ్‌లో 1648, 16వ రౌండ్‌లో 989, 17వ రౌండ్‌లో 1090 ఓట్లు సాధించారు. అయితే 8వ రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీకి 1160 మెజారిటీ, 9వ రౌండ్‌లో 439 ఓట్ల మెజారిటీ, 10వ రౌండ్‌లో 645 ఓట్ల మెజారిటీ వచ్చింది.


ఏవీ కళాశాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

### బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుకు

1వ రౌండ్‌లో 1028 ఓట్లు, 2వ రౌండ్‌లో 749 3వ రౌండ్‌లో 1371, 4వ రౌండ్‌లో 1061 5వ రౌండ్‌లో 1619 6వ రౌండ్‌లో 961, 7వ రౌండ్‌లో 1042, 8వ రౌండ్‌లో 735, 9వ రౌండ్‌లో 1000, 10వ రౌండ్‌లో 1028, 11వ రౌండ్‌లో 1078, 12వ రౌండ్‌లో 1186, 13వ రౌండ్‌లో 1125, 14వ రౌండ్‌లో 906, 15వ రౌండ్‌లో 867, 16వ రౌండ్‌లో 534, 17వ రౌండ్‌లో 893 ఓట్లు వచ్చాయి.

### పోలీసుల బందోబస్తు...

ముషీరాబాద్ నియోజకవర్గం ఎన్నికల కౌంటింగ్ జరిగిన ఏవీ కళాశాల వద్ద పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. దోమలగూడ గగన్‌మహల్ భారత్ స్కైట్స్ కార్యాలయం నుంచే 144 సెక్షన్ అమలుచేశారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రానికి వెళ్లే వివిధ పార్టీల ఎన్నికల కౌంటింగ్ ఏజెంట్లు, సిబ్బంది, మీడియా ప్రతినిధులను క్షుణ్ణంగా పరిశీలించి లోనికి పంపించారు, ఏవీ కళాశాల కౌంటింగ్ సెంటర్ వద్ద చిక్కడపల్లి ఏసీపీ నోడల్ అధికారి రమేష్ కుమార్, గాంధీనగర్ ఏసీపీ మొగులయ్య, దోమలగూడ సీఐ దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు రెడి, ట్రాఫిక్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# వికసించిన కమలం.. నేతల్లో జోష్


ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో ప్రజలకు స్వీట్లు తినిపిస్తున్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్, తదితరులు


కిషన్‌రెడ్డి విజయం సాధించడంతో నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి చౌరస్తా వద్ద బీజేపీ నేతలు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు


కిషన్‌రెడ్డి విజయం సాధించడంతో కాచిగూడ డివిజన్‌లో స్వీట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, తదితరులు




ఎన్డీయే మూడో సారి అధికారంలోకి రావడాన్ని స్వాగతిస్తూ బస్ కండక్టర్, ఆటోడ్రైవర్లకు స్వీటు తినిపిస్తున్న రాంనగర్ కార్పొరేటర్ రవిచారి తదితరులు


సికింద్రాబాద్ బీజేపీ అభ్యర్థిగా కిషన్‌రెడ్డి విజయాన్ని స్వాగతిస్తూ అంబర్‌పేట చౌరస్తాలో సంబరాలు చేస్తున్న బీజేపీ నేతలు


రాంనగర్ గుండు చౌరస్తాలో సంబరాలు నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సూర్యనారాయణశర్మ, శేషసాయి, సుబ్రహ్మణ్యం


బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి గెలుపును స్వాగతిస్తూ హరినగర్‌లో సంబరాలు చేస్తున్న బీజేపీ నేతలు గడ్డం రవి తదితరులు


ఏవీ కళాశాలలో జరిగిన కౌంటింగ్‌లో బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి మెజార్టీ రావడంతో విజయ సూచికను చూపిస్తున్న బీజేపీ నేతలు

## రూ. 15.86 లక్షలకు టోకరా..

- మనీ ల్యాండరింగ్ పేరిట వృద్ధుడికి సైబర్ నేరగాళ్ల బెదిరింపు

హైదరాబాద్ సిటీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): మనీ ల్యాండరింగ్ కేసులో మీ పాత్ర ఉందని సైబర్ నేరగాళ్ల బెదిరింపులకు పాల్పడి ఓ వృద్ధుడి ఖాతా నుంచి రూ.15.86లక్షలు కొల్లగొట్టారు. వివరాలిలా ఉన్నాయి. సికింద్రాబాద్‌కు చెందిన 80 ఏళ్ల వృద్ధుడు రిటైర్డ్ ఉద్యోగి. రెండు రోజుల క్రితం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి మీ మీద అంధేరీ పోలీస్‌స్టేషన్‌లో మనీ ల్యాండరింగ్ కేసు నమోదైందని, రాజ్ కుంద్రా చేసిన రూ. వందలకోట్ల కుంభకోణంలో మీకూ పాత్ర ఉన్నట్లు విచారణలో తేలిందని తెలిపారు. మీపై ఎఫ్ఐఆర్ నమోదైందని, మనీ ల్యాండరింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తున్నాం.. మీకున్న మొత్తం ఆస్తులతో పాటు మీ భార్య నగలన్నీ జప్తు చేస్తాం అంటూ బెదిరించారు. ఆ తర్వాత కాల్‌ను సైబర్ క్రైమ్ డిపార్టుమెంట్‌కు బదిలీ చేస్తున్నాం అంటూ నమ్మించి మరో వ్యక్తితో మాట్లాడించాడు. మనీ ల్యాండరింగ్ కేసును త్వరలోనే సీబీఐకి అప్పగిస్తున్నాం. ఈ కుంభకోణంలో మీ పాత్ర ఉందో లేదో తేలంతవరకు మీ ఆస్తులు, మీ భార్య నగలూ జప్తు చేస్తాం అంటూ సుమారు రెండు గంటలకు పైగా కేసు గురించి వివరిస్తూ వృద్ధుడిని భయభ్రాంతులకు గురిచేశారు. మరుసటిరోజు వీడియోకాల్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులు సీబీఐ నుంచి మాట్లాడుతున్నట్లు కలరింగ్ ఇచ్చారు. ప్రివెన్షన్ ఆఫ్ మనీల్యాండరింగ్ కేసులో మిమ్మల్ని అరెస్టు చేయాల్సి ఉంటుంది అని భయపెట్టారు. మిమ్మల్ని కేసు నుంచి బయట పడేయాలంటే మా ఉన్నతాధికారితో మాట్లాడుకోండి అంటూ నమ్మించారు. అలా బాధితున్ని ముగ్గులోకి దింపిన నేరస్థులు కేసులోంచి బయటపడేస్తామంటూ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బ్యాంకులో దాచుకున్న డబ్బు అంతా కలిపి మొత్తం రూ.15.86లక్షలు సైబర్ నేరగాళ్లు కొల్లగొట్టారు. ఆ తర్వాత ఆలోచనలో పడ్డ బాధితుడు ఇదంతా ఏదో పెద్ద కుట్రలా ఉందని అనుమానించి పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసిన సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు టెక్నికల్ ఎవిడెన్స్‌ను సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నగరంలో కనిపించని ట్రాఫిక్


- పలు ప్రాంతాల్లో ఖాళీగా దర్శనమిచ్చిన రోడ్లు
- మాల్స్‌లోనూ పూర్తిగా తగ్గిన సందడి
- సాయంత్రం తర్వాత కనిపించిన హడావిడి

హైదరాబాద్‌సిటీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): నగరంలో మంగళవారం ట్రాఫిక్ హడావిడి పెద్దగా కనిపించలేదు. దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ జరుతుండటం.. తెలంగాణలో పాటు ఏపీ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై గత కొద్దిరోజులుగా ఉత్కంఠగా ఎదురుచూస్తుండటంతో మంగళవారం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. దాంతో నగరంలోని రోడ్లపై పెద్దగా వాహనాల హడావిడి లేదు. ట్రాఫిక్ ఇబ్బందులు కనిపించలేదు. కూడళ్ల వద్ద ఎలాంటి ట్రాఫిక్‌జామ్ లేకుండా వాహనాలు సాఫీగా సాగిపోయాయి. అత్యవసరం అయితే మాత్రమే రోడ్డుపైకి వచ్చారు. దుకాణాలు, మాల్స్‌లోనూ జనసంచారం పెద్దగా కనిపించకపోవడంతో బోసిపోయాయి. అయితే, సాయంత్రానికి కౌంటింగ్ ముగిసి ఫలితాలు వెలువడటం పూర్తయిన తర్వాత జనం రోడ్లపైకి వచ్చారు. గెలిచిన అభ్యర్థుల మద్దతు దారులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. దాంతో సాయంత్రం తర్వాత నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ కనిపించింది. మద్యం దుకాణాలు మూసివేయడంతో మందుబాబులు వైన్స్ షాపుల ముందు దిగాలుగా కూర్చున్నారు.

## పఠాన్‌బస్తీలో కలుషిత నీటి సరఫరా

### పట్టించుకోని అధికారులు

ముషీరాబాద్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ డివిజన్ పఠాన్‌బస్తీలోని ఆటో స్టాండ్ వీధిలో 15 రోజులుగా కలుషిత నీరు సరఫరా జరుగుతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలుషిత నీటిని తాగలేక మినరల్ వాటర్ బాటిళ్లను కొనుగోలు చేస్తున్నారు. డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ నిండిపోవడంతో కలుషిత నీటి సరఫరా జరుగుతుందని సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశామని స్థానికుడు మహబూబ్‌ఖాన్ తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.


కలుషిత నీటిని చూపుతున్న స్థానికుడు

# ఏపీలో కూటమి విజయంతో గ్రేటర్‌లో సంబరాలు


ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్యా థియేటర్‌లో పవన్ కల్యాణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి సంబరాలు జరుపుకుంటున్న పవన్ కల్యాణ్ ఫ్యాన్స్


టీడీపీ నగర కార్యాలయంలో సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, అరవింద్‌కుమార్‌గౌడ్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు సాయిబాబా, తదితరులు


ఏపీలో టీడీపీ విజయం సాధించడంతో పార్టీ జెండాలతో సంబరాలు జరుపుకుంటున్న తెలుగు తమ్ముళ్ల

- జనసేన, బీజేపీ, టీడీపీ శ్రేణుల్లో జోష్

హైదరాబాద్ సిటీ నెట్‌వర్క్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల్లో మహాకూటమి విజయం సాధించడంతో భాగస్వామ్య పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. గ్రేటర్ పరిధిలోని హైదర్‌నగర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు స్థానికంగా స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. నగర కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంధ్యా థియేటర్ వద్ద పవన్ కళ్యాణ్ అభిమానులు సందడి చేశారు. ఇంకోవైపు ఏపీలో కూటమి విజయంతో పాటు తెలంగాణాలోనూ బీజేపీ 8 పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించడంతో బేగంపేటలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు సంబరాలు చేశారు. జై చంద్రబాబు, జైజై పవన్ కల్యాణ్ అంటూ నినాదాలు చేశారు. గ్రేటర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన మద్ధతుదారులు ఏపీలో కూటమి విజయం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేయడం విశేషం.


ఎన్టీఆర్ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు గడ్డె విజయ్ నేత, తదితరులు

### ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో పవన్‌కల్యాణ్ ఫ్యాన్స్ సంబరాలు

ఏపీలో టీడీపీ కూటమి భారీ మెజారిటీతో అధికారంలోకి రావడం, కూటమిలోని జనసేన అధినేత పిఠాపురంలో 70 వేల పై చిలుకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించడాన్ని స్వాగతిస్తూ నగరంలోని ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్యా థియేటర్ ఆవరణలో పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆర్. మోజెస్, నాగరాజులు సంబరాలు నిర్వహించారు. పవన్‌కల్యాణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. బాణాలు పేల్చి రంగులు చల్లుకుని సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ తరపున తమవంతు కృషి చేశామని, తాము చేసిన కృషి ఫలించిందన్నారు. కార్యక్రమంలో నరేష్, ఇబ్రహీం, వరుణ్, రవి, సాయి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ నగర కార్యాలయంలో..


భోలక్‌పూర్‌లో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేస్తున్న టీడీపీ సీనియర్ నాయకుడు అన్వర్ అలీ తదితరులు

ఏపీలో మహాకూటమి సునామీ సృష్టించి అధికారంలోకి రావడాన్ని స్వాగతిస్తూ దోమలగూడలోని టీడీపీ నగర కార్యాలయంలో మంగళవారం సంబరాలు నిర్వహించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి. సాయిబాబా ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలకు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం. అరవింద్‌కుమార్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాణాసంచాలు పేల్చి సంబరాలు జరిపారు. అరవింద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ వైఎస్ జగన్ నియంతృత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడారని అన్నారు. టీడీపీకి తెలంగాణలో రాబోయే రోజుల్లో పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. వేడుకల్లో నగర ప్రధాన కార్యదర్శులు నల్లెల కిషోర్, పి. బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు యాదగిరిరావు, చంద్రమోహన్‌గౌడ్, పరుశరామ్, ఎస్. ప్రకాష్, మేడిపల్లి శ్యామ్, విజయ్‌కుమార్, భవానీ శ్రీనివాస్, కట్ట రాములు, వెంకటస్వామి, భిక్షపతిచారి తదితరులు పాల్గొన్నారు.

### నల్లకుంట నుంచి మంగళగిరికి...

ఏపీలో టీడీపీ విజయం సాధించడంతో తెలంగాణ రాష్ట్ర తెలుగు యువత విద్యార్థి అధికార ప్రతినిధి బృందం భానుప్రకాష్, జనార్ధన్‌నాయుడు తదితరులు మంగళవారం ఉదయం తెలంగాణ నుంచి తరలివెళ్లి ఏపీ రాష్ట్రం మంగళగిరిలో పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాలతో సంబరాలు నిర్వహించారు. కూటమి విజయంతో టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్ హర్షం వ్యక్తం చేశారు.


ద్విచక్రవాహనంపై టీడీపీ జెండాతో రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్‌గౌడ్